## ఓఆర్ఎస్- ప్రాణ రక్షక ద్రవం

మధిర మార్చి 11(ప్రజాకలం ప్రతినిధి):
మాటూరుపేట వైద్యాధికారి డాక్టర్ హెచ్ వీరబాబు గారి ఆధ్వర్యంలో ఆశా కార్యకర్తల వైద్య సిబ్బంది సమావేశం జరిగినది. ఈ సమావేశంలో వైద్యాధికారి



గారు మాట్లాడుతూ మీ మీ గ్రామాల్లో ప్రతి గ్రామపంచాయతీ ఆఫీస్,అంగన్వాడీ సెంటర్ మరియు ఆశా కార్యకర్త వద్ద ఓవరాస్ ప్యాకెట్స్ డిపో ఏర్పాటు చేసి ప్రజలకు అందుబాటులో ఉంచవలెను.

వడ దెబ్బ,ఎండ వేడిని తట్టుకోవడం కోసం, డిహైడ్రేషన్ నివారణలో, విరోచనాలు అయినప్పుడు ప్రతిసారి శరీరం నిస్సత్తుగా మారిన సమయంలో ఈ ఓఆర్ఎస ఒక స్పూన్ ఒక గ్లాసులో వేసి కలిపి తాగించవలెను. జ్వరం కూడా ఉంటే పారాసెటమోల్ మాత్రమే మిగించవలెను. 30 సంవత్సరాల అందరికీ, వైద్యులు గుర్తించిన షుగర్ బీపీ కేసులకు మందులు ఇవ్వవలెను. వారికి తగిన జాగ్రత్తలను తెలియపరచవలెను. ఈనెల 11 నుంచి 24 వరకు జాతీయ కుష్టు నిర్మూలన కార్యక్రమంలో భాగంగా శరీరంపై రాతిరంగు, మొద్దు బారిన మచ్చలు ఉన్న వారిని గుర్తించడం జరుగుతుందని, జాతీయ ఆరోగ్య కార్యక్రమములు అయినా గర్భిణీ స్త్రీల నమోదు, హాస్పిటల్ నార్మల్ డెలివరీ, వ్యాధి నిరోధక టీకాలు, పల్స్ పోలియో కార్యక్రమము,క్షయ కేసులు గుర్తింపు, బోధ వ్యాధి గుర్తింపు ఇతర ఆరోగ్య కార్యక్రమంలో పై రివ్యూ చేయడం జరిగింది ఈ సమావేశంలో వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## తోట కాంతమ్మ జ్ఞాపకార్థం దుప్పట్లు పంపిణి

మధిర మార్చి 11( ప్రజాకలం ప్రతినిధి)
మధిర మహాశివరాత్రి ఉత్సవాలు పురస్కరించుకొని గడిచిన రెండు రోజులు క్రితం మధిర బంజార కాలనీ వాసులు తోట కాంతమ్మ జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు లక్ష్మి రాములు రమణ, జగదీష్ లు ప్రముఖ సామజిక సేవకులు లంకా కొండయ్య చూసిన మేరకు గత పది సంవత్సరాలు నుండి




నిరుపేదలకు యాచకులకు చెప్పులు దుప్పట్లు ఉచితంగా పంపిణి చేస్తున్నారు

ఈ కార్యక్రమంలో భాగంగా ఈ సంవత్సరం కూడ తిరునాళ్ల క్యాంపులో ప్రముఖ వైద్యులు నల్గొండ డిఎంహెచ్ఓ డా కొండల రావు ఆలయ సందర్శించిన సందర్బంగా చేతులు మీదుగా ఆ సమయానికి పేదలకు పంపిణి చేయటం జరిగింది. ఈ సందర్బంగా కొండయ్య మాట్లాడుతు పరోపకారం మహోద్యేయం అంటూ ఎదుటి మనిషికి కొంతైనా సహాయం చేయటం అభినందనీయ0 అని పేర్కొన్నారు.

## ప్రతి మనిషి దానగుణం కలిగి ఉండాలి -పాస్టర్ ఎన్ బాబురావు

మదిర మార్చి11(ప్రజా కలం ప్రతినిధి)
మధిర పట్టణంలో సోమవారం ఉదయం ప్రభుత్వం హాస్పిటల్ మధిర



నందు ప్రభుత్వ వైద్యుల సహాయంతో మధిర నియోజకవర్గం మధిర పాస్టర్ ఫెలోషిఫ్ అధ్యక్షులు పాస్టర్ ఎన్ బాబురావు మిత్ర బృందం ఆధ్వర్యంలో గర్భిణీ స్త్రీలకు ఇన్ పేషెంట్ లకు పండ్లు పంపిణి చేసినారు. ఈ కార్యక్రమం ప్రభుత్వం వైద్యులు మధిర డాక్టర్ అనిల్ కుమార్ డా. ప్రేమ్ కుమార్ చేతుల మీదుగా పంపిణి చేసినారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ కమిటీ సభ్యులు జాషువా జాన్ ఫీటర్ పాల్, హాస్పిటల్ హెడ్ నర్సు బృందం హెచ్ వనో యూనియన్ నాయకులు సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## జాతరలో శ్రీ సీతారామాంజనేయ కళాపరిషత్ వారి సంస్కృతిక కార్యక్రమాలు

మధిర మార్చి 11( ప్రజా కలం ప్రతినిధి)
మధిర మహాశివరాత్రి పురస్కరించుకొని మృత్యుంజయ స్వామి వారి ఆలయం ప్రాంగణంలో ప్రతి సంవత్సరం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించబడతాయి. దీనిలోని భాగంగా మాటూరు పేట శ్రీ సీతారామాంజనేయ కళాపరిషత్ ఆధ్వర్యంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మూడవ రోజు అయిన ఆదివారం రాత్రి రామాంజనేయ యుద్ధం నాటకం నుండి యుద్ధ ఘట్టం ను ,శ్రీకృష్ణ రాయబారం నాటకం నుండి పటక ఘట్టం ప్రదర్శించడం ప్రదర్శన నిర్వహించారు. అందులోనే పాత్ర లు పాత్రధారులు శ్రీకృష్ణరాయబారం నాటకం నుండి పడక ఘట్టంలో శ్రీకృష్ణుడుగా గద్దం సుబ్బారావు, దుర్యోధనుడిగా రామవరపు సీతారాం ప్రసాద్, అర్జునుడిగా పాత కొట్టు మధుసూదన్ రెడ్డి, అలానే రామాంజనేయ యుద్ధం నాటకం నుండి యుద్ధ ఘట్టంలో శ్రీరాముడుగా కే దుర్గారావు, ఆంజనేయుడిగా ఎన్ రమణ ఉన్నారు. శ్వేత రామాంజనేయ కళాపరిషత్తు ఆధ్వర్యంలో ఆలయ నిర్వహణ అధికారి జగన్మోహన్ రావు, పూతుంభాకా శ్రీకృష్ణ ప్రసాద్ , మల్లు నందినివారి తనయుడు మల్లు సూర్య విక్రమాదిత్యాలను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సూర్యశెట్టి కిషోర్, పట్టణ ఎస్సై సంధ్య, తదితరులు పాల్గొన్నారు.

## ముంబై తెలుగు చర్చిలో మహిళ దినోత్సవం



ముంబై:(ప్రజా కలం ప్రతినిధి) మార్చ్ 11:భారత రాజ్యాంగం ప్రతి పౌరుడికి మత స్వేచ్చను కల్పించింది. ముంబై మహానగరంలో ఆంధ్ర తెలంగాణకు చెందిన ప్రజలు తమ దైవ ఆరాధన కోసం అనేక క్రైస్తవ ప్రార్థన మందిరాలు స్వయం కర్చులతో నిర్మించుకున్నారు. అట్టి చర్చిలు ఆధ్యాత్మకత తోపాటు సామాజిక సాంస్కృతిక దేశభక్తి కార్యక్రమాలు నిర్వహిస్తుంటారు. అందులో భాగంగానే ఆదివారం తూర్పు శాంతక్రుజ్ ఆనంద్ నగర్లోగల అగ్నిజ్వాల మినిస్ట్రీస్ అధ్వర్యంలో అంతర్జాతీయ మహిళ దినోత్సవం ఘనంగా జర్పారు. ప్రముఖ అతిథిగా "యాత్ర ఏక్ రాహా" ఎన్.జీ.ఓ సంస్థ అధ్యక్షురాలు డాక్టర్ సుచరిత కనకరత్నం గారు హాజరై ప్రసంగించారు. ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ విశ్వ మహిళ దినోత్సవం యొక్క విశిష్టతలు, దాని ప్రాధాన్యత, చరిత్రను సవిస్తరంగా వివరించారు. ఇలాంటి కార్యక్రమాలు చర్చి ప్రాంగంలో జర్పుకోడం చాలా సంతోషకరమైన విషయమని సుచరిత గారు కొనియాడారు. ఆరంభంలో సుచరిత గారిని అగ్నిజ్వాల మినిస్ట్రీస్ చర్చి పాస్టర్ సుంకరి ప్రభుదాస్ గారు ఆమెకు శాల్వ కప్పి, పుష్ప గుచ్చం ఇచ్చి ఆత్మీయంగా సత్కరించారు. అనంతరం "స్వీట్ కేక్" ను కట్ చేసి మహిళ దినోత్సవాన్ని సెలబ్రేట్ చేశారు. ఈ కార్యక్రమంలో మినిస్ట్రీస్ మహిళ ప్రముఖులైన సిస్టర్ మమతా మిశ్రా, సిస్టర్ మరియా సుంకరి, సహీదా, సలోమి, శ్రేయ, సుఖదా, మరియా కెవ్డా, మంగళ్, సుజాత, సాటేక్క, అందాలమ్మ, మల్లమ్మ తోపాటు సుంకరి సదానంద్, విద్యా సాగర్, కెవ్డా రాజు తదితర్లు పాల్గొని విజయవంతం చేశారు.

## వరకట్నం కోసం మహిళను వేధించిన భర్త - అతడిపై గృహహింస, వరకట్నం కేసు నమోదు

ఎల్లారెడ్డి మార్చ్ 11 ప్రజాకలం ప్రతినిధి : ఎల్లారెడ్డి మండలంలోని మత్తమాల గ్రామానికి చెందిన పెద్ద గొల్ల సుగుణవ్వ అనే మహిళను ఆమె భర్త తల్లి గారి ఇంటి నుండి వరకట్నం, బంగారం తీసుకురమ్మని వేధించడంతో అతడిపై గృహహింస, వరకట్నం కేసులు నమోదు చేసినట్లు ఎస్సై బొజ్జ మహేష్ తెలిపారు. ఈ సంఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని మత్తమాల గ్రామానికి చెందిన పెద్దగొల్ల సుగుణవ్వ అనే మహిళను గత 25 సంవత్సరాల క్రితం మెదక్ జిల్లాలోని కొత్తపల్లి గ్రామానికి చెందిన పెద్ద గొల్ల మల్లయ్యకు ఇచ్చి వివాహం జరిపించారు. అనంతరం ఆమెకు సంతానం కలగకపోవడంతో 15 సంవత్సరాల క్రితం మంజుల అనే మరో మహిళతో మల్లయ్యకు మొదటి భార్య సుగుణవ్వ అంగీకారంతో వివాహం జరిపించారు. అప్పటినుండి ముగ్గురు కలిసి ఒకే ఇంట్లో కాపురం ఉంటున్నారు. ఈ క్రమంలోనే మంజులకు ముగ్గురు సంతానం కలిగారు. గత ఆరు నెలల నుండి సుగుణవ్వను వారి తల్లి గారి ఇంటి నుండి డబ్బులు, బంగారం తెమ్మని వేధిస్తూ భర్త మల్లయ్య, రెండవ భార్య మంజుల ఇంట్లోంచి వెళ్ళగొట్టారు. దీంతో సుగుణవ్వ ఎల్లారెడ్డి పోలీస్ స్టేషన్లో వారిరువురిపై ఫిర్యాదు చేశారు. ఈ మేరకు భర్త మల్లయ్య పై గృహహింస కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## ఎల్లారెడ్డిలో నేడు అధికారికంగా సంత్ శ్రీ సేవాలాల్ మహరాజ్ జయంతి వేడుకలు

ఎల్లారెడ్డి మార్చి 11 ప్రజా కలం ప్రతినిధి : గిరిజనుల ఆరాధ్య దైవం సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ 285 వ జయంతి వేడుకలను అధికారికంగా నేడు ఎల్లారెడ్డి పట్టణంలోని ముత్యపు రాఘవులు ఫంక్షన్ హాల్ లో నిర్వహిస్తున్నట్లు ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం నాయకులు తెలిపారు. సోమవారం ఎల్లారెడ్డి పట్టణంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ మంగళవారం పట్టణంలో బంజారాల ఆరాధ్యదైవం సద్గురు శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలను అధికారికంగా ఎల్లారెడ్డి నియోజకవర్గ స్థాయిలో నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు, ఎల్లారెడ్డి ఆర్డీవో మన్నే ప్రభాకర్ తో పాటు, అధికారులు, ప్రజాప్రతినిధులు, నియోజకవర్గ పరిధిలోని ఆయా మండలాల బంజారా నాయకులు, కారొబార్లు, యువకులు,



గిరిజన సంఘాల ప్రతినిధులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

తెలంగాణ ప్రభుత్వం సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలకు నిధులు మంజూరు చేసి అధికారికంగా జయంతిని నిర్వహించడం హర్షణీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా మండలాల బంజారా సంఘాల అధ్యక్షులు లింబేష్ రాథోడ్, గన్యా, శంకర్, బాబు సింగ్, నాయకులు సురేందర్, సక్ర, గోవింద్, పరుశురాం, హరి లాల్ ,పీర్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## బీసీలను అవమానపరచడం పద్ధతి కాదు -రఘునందన్

గజ్వేల్: 11మార్చి 2024 ( ప్రజా కలం ప్రతినిధి )
బీసీ ఐక్యవేదిక సిద్దిపేట జిల్లా వారి ఆధ్వర్యంలో మన్నే అరికెల బాబు ముదిరాజ్ . ఉండు శ్రీనివాస్ రజకలు మాట్లాడుతూ పది సంవత్సరాల్లో ఐదు సార్లు పార్టీ టికెట్ ఇస్తే నాలుగుసార్లు ఓడిపోయి ఒక్కసారి గెలిచింది వందల మంది కార్యకర్తలు ప్రచారం చేస్తే గెలిచావు కానీ పార్టీ పని చేయలేదు, నాయొక్క సొంత బలం నా ఫేస్ వ్యాల్యూ తో గెలిచాను అన్నావు.

కానీ బీసీలు అంటే అంత చులకన నా నీకు బీసీ కార్యకర్తలు బీసీ నాయకులు నీకు చులకన ఇంతకాలం నీకు పార్టీ టికెట్టు వచ్చింది బీసీలతో కాదా ఈసారి నీకు టికెట్ ఇవ్వకుంటే ఆ నాయకులు దొంగలు ఎలా అవుతారు. నువ్వు చేసిన తప్పులకు టికెట్ రాకపోతే జాతీయ ఓబీసీ మోర్చా అధ్యక్షులు డాక్టర్ లక్ష్మణ్, జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్, జాతీయ కార్యవర్గ సభ్యులు ఈటల రాజేందర్ ఎలా కారణమవుతారు బిజెపి జాతీయ అధ్యక్షులు జేపీ నడ్డా ని, హెూమ్ మినిస్టర్ అమిత్ షా ని అడ్డగోలుగా జాతీయ మీడియాతో మాట్లాడినప్పుడు వారు ఎలా వదిలిపెట్టారు. మాకు తెలియదు కానీ వాళ్లు వదిలిపెట్టారు కానీ మా బీసీ నాయకులపై అభండాలు వేస్తే



చూసుకుంటాం, నిన్ను వదిలి పెట్టేది లేదు నీ అబద్దపు దుష్ప్రచారాలు, వెంటనే ఆపకపోతే నువ్వు ఎమ్మెల్యే గా మూడు సంవత్సరాలు టిఆర్ఎస్ తో కుమ్మక్కై అక్రమంగా సంపాదించిన ఆస్తుల గురించి బహిరంగ చర్చకు జరపల్సొస్తుంది జాగ్రత్త, మాట మాట్లాడితే ఎవరు నిజమైన పార్టీ కార్యకర్తలు అందరికి తెలుసు, నీవు జాతీయ రాష్ట్ర నాయకులపై అహంకారపు చేష్టలు మానుకోకపోతే నీ మీద క్రమశిక్షణ చర్యలు తీసుకునేలా పార్టీ నాయకత్వంపై ఒత్తిడి తెస్తాం, తస్మాత్ జాగ్రత్త, రఘునందన్.

## పాల బిల్లులు వెంటనే చెల్లించాలి.

గజ్వేల్:11 మార్చి 2024 ( ప్రజా కలం ప్రతినిధి )
పెండింగ్లో ఉన్న పాల బిల్లులో వెంటనే చెల్లించి మమ్మల్ని ఆదుకోవాలని పాడే రైతులను డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం గజ్వేల్ పట్టణంలోని శ్రీ విజయ మిల్క్ చిల్లింగ్ సెంటర్ వద్ద జగదేవపూర్ మండలంలోని తీగుల్ గ్రామానికి చెందిన పలువురు పాడి రైతులు ఆందోళనకు దిగారు. అనంతరం మిల్క్ చిల్లింగ్ సెంటర్ మేనేజర్ కు తమకు రావాల్సిన పాల బిల్లులను చెల్లించాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గజ్వేల్ లోని విజయ డైరీ కి తాము పోసిన పాలకు సంబంధించి గత రెండు నెలల నుంచి బిల్లులు రావడం లేదని దీంతో ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వాపోయారు పలువురు బిల్లుల కోసం అధికారులను సంప్రదించినప్పటికీ ఎటువంటి ఫలితం లేకుండా పోయిందని, ఇప్పటికైనా స్పందించి మాకు



రావాల్సిన పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పాడే రైతులు చైర్మన్ కర్ణ రెడ్డి, నరేష్, భాస్కర్, రాంబాబు, ప్రభాకర్, స్వామి, రవీందర్ రెడ్డి, మల్లేశం, కనకయ్య, యాదగిరి, నర్సయ్య, తదితరులు పాల్గొన్నారు.



## ముంబైలో అంతర్జాతీయ మహిళ దినోత్సవం

ముంబై:( ప్రజా కలం ప్రతినిధి) మార్చ్ 11
అంతర్జాతీయ మహిళ దినోత్సవం పురస్కరించుకొని మహిళ జాగృతి సేవా సంస్థ అధ్వర్యంలో ఆదివారం సాయంత్రం సంఘర్ష్ నగర్ సెక్టర్ 32 ప్రణాంగంలో మహిళల ఉత్సవం నిర్వహించారు. ఆరంభంలో జ్ఞానజ్యోతి సావిత్రిమాయి ఫూలే స్మృతికి సాక్షిగా ఆమె చిత్రపటానికి ప్రముఖ మహిళ మణులు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. మేజిసియన్ ప్రదీప్ కామత్ అద్భుతమైన మేజిక్ షో నిర్వహించారు. ఈ మేరకు సరిత చౌవల్ వారి టీంచే ఓ మంచి నాటిక ప్రదర్శించారు. ఐడియా గ్రూప్ వారిచే "మై ఔరత్ హు" అనే హింది నాటికను ప్రదర్శించారు. ఈ సందర్బంగా కార్మిక నేత రమేష్ చౌవల్ కార్యక్రమం యొక్క ఉద్దేశాన్ని సవిస్తరంగా వివరించారు. "యాత్ర ఎక్ రాహా" కు చెందిన సోషల్ వర్కర్ డాక్టర్ సుచరిత కనకరత్నం గారు ప్రజలకు చేసిన సేవా కార్యక్రమాల్ని వివరిస్తూ, మీకోసం కూడా అన్ని విధాలుగా సహకరిస్తానని మహిళ లోకానికి ఆమె ఈ సందర్భంగా హామీచ్చారు. ఈ సాంస్కృతిక ఉత్సవంలో స్థానిక శివసేన పార్టీ కౌన్సిలర్ ఈశ్వర్ తైయిడే, ఆశాతాయి తైయిడే, డాక్టర్ నర్మదా రెడ్డి, టీచర్ ఎంలత మౌర్య, ఆశా దందార్, వీరికి సహాయకులుగా ఇద్దరు ఎడిటర్లు చింతల లక్ష్మణ్, సిరిమల్లె శ్రీనివాస్ లతోపాటు ప్రముఖ బహుజన సంఘాల నాయకులు పాల్గొని, మహిళ దినోత్సవానికి శుభాకాంక్షలు తెలియజేశారు.

## మెడిసిటీ హాస్పిటల్ వారి ఉచిత మెగా వైద్య శిబిరం

దుబ్బాక / దౌల్తాబాద్ ప్రజాకలం ప్రతినిధి మార్చి 11.
ఉచిత మెగా వైద్య శిబిరాని మండల పరిధిలోని ఇంద్రప్రియల్ గ్రామంలో సోమవారం నిర్వహించడము జరిగినది. ఈ వైద్య శిబిరంలో గ్రామస్తులకు బీపీ, షుగర్ పరీక్షలు, కంటి పరీక్షలతో పాటు చెవి, ముక్కు, గొంతు, వరిబీజము, బీజకుట్టు, గడ్డలు, కనతులు, థైరాయిడ్ గడ్డలు, గర్భ సంచికి సంబంధించిన



సమస్యలు, కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు, చర్మ సమస్యలు, మోకాళ్ళ నొప్పులు, నడుము నొప్పులు, ఊపిరితిత్తుల సమస్యలు చూసి రోగులకు మందులను ఉచితంగా పంపిణీ చేయడం జరిగింది. ఈ వైద్య శిబిరంలో 135 మందికి షుగర్, బీపీ, టెస్టులు చేయడం జరిగినది. ఆపరేషన్ అవసరము ఉన్న వాళ్ళ 42 మందిని రిపర్ రాయడం జరిగింది. వీరిని మెడిసిటీ హాస్పిటల్ కు తరలించి ఉచిత ఆపరేషన్లు చేయడం జరుగుతుంది. ఈ వైద్య శిభిర కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శ్యామల కుమార్, సెక్రెటరీ రాజేష్, వార్డు వార్డ్ మెంబర్ సంగీత, లాస్య కృష్ణ, కో ఆప్షన్ నెంబర్ ఎండీ షాదుల్లా, కొత్తింటి స్వామి, గజ్వేల్ ముత్యాలు, వీరం చంద్రం, గ్రామ ప్రజలు, డాక్టర్లు ఒమార్, అభిషేక్, సుచిత్ర, హషిత, రవిచంద్ర, మార్కెటింగ్ ఇంచార్జి కుమారస్వామి, నాగార్జున, సత్యనారాయణ, లక్ష్మి తదితరులు పాల్గొనడం జరిగింది.

## ఎల్లారెడ్డి బీజేపీ మండలాధ్యక్షుడిగా పెద్దెడ్ల నర్సింలు

ఎల్లారెడ్డి మార్చ్ 11 ప్రజాకలం ప్రతినిధి : భారతీయ జనతా పార్టీ ఎల్లారెడ్డి మండల అధ్యక్షుడిగా స్థానిక వైస్ ఎంపీపీ పెద్దెడ్ల నర్సింలు నియమితులయ్యారు. ఈ మేరకు జిల్లా పార్టీ అధ్యక్షురాలు అరుణతార నియామక పత్రాన్ని విడుదల



చేసినట్లు ఆయన తెలిపారు. నర్సింలు 2006 లో మండలంలోని జంగమయ్యపల్లి సర్పంచ్ గా పనిచేశారు. అనంతరం 2011లో అప్పటి తెలంగాణ రాష్ట్ర సమితి ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడిగా కొనసాగారు. అనంతరం 2019 లో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో రుద్రారం ఎంపీటీసీగా ఎన్నికై, ప్రస్తుతం ఎల్లారెడ్డి వైస్ ఎంపీపీగా కొనసాగుతున్నారు. అతి చిన్న వయసులోనే ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొని రాజకీయంగా నిలదొక్కుకొని ప్రస్తుతం భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడిగా నర్సింలు ఎన్నికవడం విశేషం. తనపై నమ్మకం ఉంచి మండలాధ్యక్షుడిగా పదవీ బాధ్యతలు అప్పగించిన జిల్లా, రాష్ట్ర స్థాయి నేతలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా పార్టీ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని ఆయన అన్నారు.

## ఎల్లారెడ్డి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడిగా కురుమ సాయిబాబా

ఎల్లారెడ్డి మార్చి 11 ప్రజాకలం ప్రతినిధి : ఎల్లారెడ్డి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడిగా యువనేత కురుమ సాయిబాబాను నియమితులయ్యారు. కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ, పార్టీ అభివృద్ధికి విశేషంగా కృషి



చేసే సాయిబాబా కు మండల అధ్యక్షుడి పదవి వరించడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి మండల అధ్యక్షుడిగా నియమించిన ఎమ్మెల్యే మదన్ మోహన్ రావుకు కృతజ్ఞతలు తెలిపారు. తన శాయశక్తుల పార్టీ అభివృద్ధి కోసం కృషి చేస్తానని ఎమ్మెల్యే తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానన్నారు. అలాగే కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడిగా వినోద్ గౌడ్, యువజన విభాగం అధ్యక్షుడిగా సంతోష్ లను నియమించినట్లు ఆయన తెలిపారు. కాగా మండల అధ్యక్షుడిగా నియమితులైన కురుమ సాయిబాబాను పలువురు యువకులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు శాలువాలు, పూలమాలలతో సన్మానించి అభినందనలు తెలుపుతున్నారు.

# పూసల చైతన్య వేదిక క్యాలండర్ ఆవిష్కరించిన మున్సిపల్ చైర్మన్ రాజమౌళి



గజ్వేల్:11 మార్చి 2024 ( ప్రజా కలం ప్రతినిధి )

గజ్వేల్ లో సోమవారం పూసల చైతన్య వేదిక క్యాలెండర్ ను గజ్వేల్- ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ ఎన్ సి.రాజమౌళి చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు ఎన్ సీ.సంతోష్ గజ్వేల్ పూసల సంఘం జనరల్ సెక్రెటరీ పొదిల ప్రకాష్, మరియు పూసల చైతన్య వేదిక సిద్దిపేట జిల్లా అధ్యక్షులు మర్రి స్వామి, పూసల సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## ఎమ్మెల్యే మదన్మోహన్రావును కలిసిన...

## - జహీరాబాద్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి సురేష్ షెట్కార్

ఎల్లారెడ్డి మార్చ్ 11 ప్రజాకలం ప్రతినిధి : జహీరాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి, మాజీ ఎంపీ సురేష్ షెట్కార్ సోమవారం ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్మోహన్రావును హైదరాబాదులోని ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రానున్న ఎంపీ ఎన్నికల్లో తన గెలుపు కోసం కృషి చేయాలని సురేష్ షెట్కార్ ఎమ్మెల్యే మదన్మోహన్రావును కోరినట్లు సమాచారం. అనంతరం ఎమ్మెల్యే మదన్మోహన్రావు కాంగ్రెస్ పార్టీ జహీరాబాద్ ఎంపీ అభ్యర్థిగా ఎన్నికైన సురేష్ షెట్కార్ ను అభినందించి, శాలువాతో సన్మానించారు.



# శేషమా ఇండెన్ గ్యాస్ ఏజెన్సీ ఆధ్వర్యంలో ఉచిత గ్యాస్ కనెక్షన్లు పంపిణీ



గజ్వేల్:11 మార్చి 2024 ( ప్రజా కలం ప్రతినిధి ) గజ్వేల్ పట్టణంలోని శేషమా గ్యాస్ ఏజన్సీ ఆధ్వర్యంలో సోమవారం ప్రధాన మంత్రి ఉజ్వల యోజన పథకం క్రింద మహిళలకు స్వచ్ఛమైన ఎల్ పీ జీ గ్యాస్ కనెక్షన్లు అందించడం జరిగిందని శేషమా ఇండెన్ గ్యాస్ మేనేజర్ షిరిశా రావ్ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్య0గా ప్రధానమంత్రి ఉజ్వల యోజన పథకం ద్వారా మహిళల ఆరోగ్యాన్ని కాపాడటం లక్ష్యంగా పెట్టుకుని, తద్వారా వారు పొగతో కూడిన వంటశాలలలో వారి ఆరోగ్యంతో రాజీ పడాల్సిన అవసరం లేకుండా లేదా కట్టెలు సేకరించడానికి అసురక్షిత ప్రాంతాలలో సంచరించాల్సిన అవసరం లేదని అన్నారు. శేషమా గ్యాస్ ఏజెన్సీలో వందల సంఖ్యలో మహిళలు దరఖాస్తులు చేసుకున్నారని, ఇందులో భాగంగా వందకు సుమారు వంద శాతం అందరికి ప్రధానమంత్రి ఉజ్వల పథకం ద్వారా కనెక్షన్లు సోమవారం ఇవ్వడం జరిగిందని వినియోగదారులు చాలా సంతోషాన్ని వ్యక్తం చేశారన్నారు. అదే విధంగా సోమవారం ఉదయం దరఖాస్తుల గడువు ముగియడం తో కొంతమందికి నిస్పృహకు గురయ్యారని ఇంకా ఈ సదవకాశం కోసం కనీసం రెండు మూడు రోజుల వ్యవధి ఉంటే వినియోగదారులు అందరూ సంతోషించే వారని అన్నారు

# సి ఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేఖం




కూకట్ పల్లి, మార్చి 11, ప్రజా కలం ప్రతినిధి: ఆర్టీసీ కార్మికులకు ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీ మేరకు కాంగ్రెస్ సారథ్యంలోని ప్రజా ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆర్టీసీ కార్మికులకు 21% ఫిట్ మెంట్ ప్రకటించారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ దివాళకోరు విధానాల వల్ల తీవ్రంగా నష్టపోయినా గానీ, ఆర్థికంగా భారం అనుకోకుండా సంవత్సరానికి సుమారు 418 కోట్ల రూపాయలు భారం పడుతున్నా, 53,071 మంది ఆర్టీసీ కార్మికులకు లాభం జరగాలనే ఉద్దేశంతో నిర్ణయాన్ని తీసుకున్నారు. ఈ నిర్ణయంతో ఆర్టీసీ కార్మికులు ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహృదయంతో నిర్ణయం తీసుకున్న సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ జిల్లా అధ్యక్షులు హరి వర్ధన్ రెడ్డి ఆదేశాల మేరకు, కూకట్ పల్లి ఇంచార్జి బండి రమేష్ ఆధ్వర్యంలో కూకట్ పల్లి ఆర్టీసీ డిపో వద్ద ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి సోమవారం పాలాభిషేకం చేశారు.

# కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కుల అందజేత



కూకట్ పల్లి, మార్చి 11, ప్రజా కలం ప్రతినిధి: కూకట్ పల్లి మండలానికి సంబంధించిన 266 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కులను సోమవారం ఎమ్మెల్యేలు మాధవరం కృష్ణారావు, అరికెపూడి

గాంధీ కూకట్ పల్లి ఎంఆర్ఓ కార్యాలయంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కృష్ణారావు మాట్లాడుతూ నిరుపేదల ఆడబిడ్డ పెళ్ళికి దేశంలో ఎక్కడా లేని విదంగా గత ముఖ్యమంత్రి కేసీఆర్ మానవతా దృక్పథంతో పథకాన్ని ప్రవేశపెట్టారని, ఇప్పటికే నియోజకవర్గంలో 18 వేల మందికి కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ చేసామని అన్నారు. ఈ విధంగా చెక్కులు అందించే సమయంలో వారికి భోజన సదుపాయం కల్పించి ప్రతి ఆడబిడ్డని గౌరవించి చెక్కులు ఇచ్చి పంపించేవారమని, కానీ నేడు ప్రభుత్వ సూచన మేరకు ఎంఆర్ఓ కార్యాలయం నందు నిర్వహించాల్సి వచ్చిందని తెలిపారు. మంచి పని చేసినప్పుడు ఎవరినైనా అభినందించాలని, అలాగే కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు 1లక్ష 116 తో సహా తులం బంగారం కూడా అందిస్తే సంతోషిస్తామని అన్నారు. అరికెపూడి గాంధీ మాట్లాడుతూ తామెప్పుడూ ప్రజల పక్షాన్నే ఉంటామని ప్రజల కోసం మంచి చేసే ఏ ప్రభుత్వాన్ని అయినా సమర్థిస్తామని, సంక్షేమమే ధ్యేయం అభివృద్ధి లక్ష్యంగా ముందుకు వెళతామని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు మందడి శ్రీనివాసరావు, జూపల్లి సత్యనారాయణ, సబియా గౌసుద్దీన్, పగడాల శిరీష బాబురావు, ఎంఆర్ఓ స్వామి, మాజీ కార్పొరే టర్లు తూము శ్రవణ్ కుమార్, తదిత రులు పాల్గొన్నారు.



# పార్లమెంటు ఎన్నికల గెలుపు కోసం ప్రతి ఒక్కరూ సైనికునిల పనిచేయాలి

## - రాయపోల్ నూతన మండల అధ్యక్షులు రాజా గౌడ్

దుబ్బాక / రాయపోల్ ప్రజాకలం ప్రతినిధి మార్చి 11.

రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో కోసం బిజెపి పార్టీ ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేసి బిజెపి అభ్యర్థి గెలుపే లక్ష్యంగా కృషి చేయాలని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి కానుగంటి శ్రీనివాస్ అన్నారు. ఆదివారం రాయపోల్ బిజెపి మండల నూతన అధ్యక్షులు రాజా గౌడ్ అధ్యక్షతన కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గత ఎనిమిది సంవత్సరాలుగా మండల అధ్యక్షులుగా పనిచేస్తూ పార్టీ బలోపేతం కోసం కృషి చేసిన మాదాస్ వెంకట్ గౌడ్ ను, నూతనంగా ఎన్నికైన రాయపోల్ మండల అధ్యక్షులు రాజాగారి రాజా గౌడ్ ఇద్దరినీ ఘనంగా సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో మెదక్ నియోజకవర్గంలో బిజెపి పార్టీ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించడానికి రాయపోల్ మండలంలోని ప్రతి ఒక్క కార్యకర్త సైనికుడిలా పనిచేయాలన్నారు. గత రెండు పర్యాయాలు దేశంలో నరేంద్ర మోడీ ప్రధానమంత్రిగా ఎన్నో సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రవేశపెట్టారని, కేంద్ర ప్రభుత్వ పథకాలను గ్రామస్థాయి వరకు తీసుకువెళ్లి ప్రజలకు వివరించాలన్నారు. దుబ్బాక నియోజకవర్గంలో ఇటీవల జరిగిన సాధారణ ఎన్నికలలో ఓటమి కారణాలు తెలుసుకొని, వాటి నుంచి పాఠాలు నేర్చుకోవాలన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రపంచంలోనే భారతదేశానికి గుర్తింపు తీసుకువచ్చారన్నారు ఈనెల 12వ తేదీన హైదరాబాద్ ఎల్బి స్టేడియంలో సోషల్ మీడియా ఇన్చార్జిల జరిగే సమావేశానికి ముఖ్యఅతిథిగా కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా వస్తున్నారని, ఆ సమావేశాన్ని విజయవంతం చేయడానికి కృషి చేయాలన్నారు.

ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ వైస్ చైర్మన్ రవీందర్ గౌడ్, బిజెపి మాజీ మండల అధ్యక్షులు వెంకట గౌడ్, జిల్లా కార్యవర్గ సభ్యులు రవీందర్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి భాస్కర్ రెడ్డి, ఎస్సీ మోర్చా జిల్లా మాజీ అధ్యక్షులు స్వామి, ఎస్సీ మోర్చా మండల అధ్యక్షులు నర్సింలు, సీనియర్ నాయకులు నీల స్వామి, నీల చంద్రం, స్వామి, తిరుపతి రెడ్డి, నరేష్ గౌడ్, డాక్టర్ స్వామి, వెంకట్ గౌడ్, సంతోష్ రెడ్డి, సుఖేందర్, మధు, గోపాల్, ప్రభాకర్ రెడ్డి, కృష్ణ గౌడ్, హరి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం. తీగుల్ మాజీ సర్పంచ్: కప్పర భాను ప్రకాశ్ రావు



గజ్వేల్ నియోజకవర్గం:11 మార్చి 2024 ( ప్రజా కలం ప్రతినిధి )

గజ్వేల్ నియోజకవర్గం మాజీ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు తిగుల్ తాజా మాజీ సర్పంచ్ సోమవారం గజ్వేల్ కేంద్రంలో సిద్దిపేట జిల్లా ఎస్ సి సెల్ అధ్యక్షుడు విజయ్ కుమార్, ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర మాజీ కార్యదర్శి ప్రశాంత్ తో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇచ్చిన వాగ్దానాన్ని తుచా తప్పకుండా నిలబెట్టుకోవడం కాంగ్రెస్ పార్టీకే సాధ్యం అని తెలిపారు. ఇచ్చిన ఆరు గ్యారెంటీ లో నాలుగు అమలులో ఉండగా సోమవారం అయిదవ గ్యారెంటీ ఇందిరమ్మ ఇళ్లను లాంఛనంగా ప్రారంభించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మంత్రులకు కాంగ్రెస్ పార్టీ కృతజ్ఞతలు తెలిపారు. నియామకాల ప్రక్రియనే కావొచ్చు, నిరుద్యోగుల పట్ల అకుంఠిత దీక్షతో ఉద్యోగాల కల్పనపై తీవ్ర కసరత్తు చేస్తున్నది. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం అని కొనియాడారు. ఇచ్చిన హామీల్లో ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ వస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం. రేపు మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు మహిళా పక్షపాతిగా కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉన్నదని తెలిపారు. కరెంట్ పై ప్రతిపక్షాలు తప్పుడు ఆరోపణలు చేస్తున్నాయని ఈ ప్రజా ప్రభుత్వం కాంగ్రెస్ పై తప్పుడు ఆరోపణలు చేస్తున్న ప్రతిపక్షాలకు రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు తగిన విధంగా బుద్ధి చెపుతారని కాంగ్రెస్ కు పెరుగుతున్న ఆదరణ చూసి ఓర్వలేక పిచ్చి పిచ్చిగా ఆరోపణలు చేస్తున్నారని గెలిచి వంద రోజులు కూడా కాకుండానే ఐదు గ్యారెంటీలు అమలు దిశలో ప్రభుత్వం ఉంటే జీర్ణించుకోలేక పోతున్నారని దుయ్యబట్టారు.ఇందిరమ్మ ఇళ్ల పథకం చాలా మంచి పథకం అని అన్నారు. ఈ కార్యక్రమంలో కొండపక రవి, అన్నసగర్ రవి, గోపాల్ పూర్ స్వామి, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ఎల్ ఓ సి అందజేత



కూకట్ పల్లి, మార్చి 11, ప్రజా కలం ప్రతినిధి:

యాదాద్రి భువనగిరి జిల్లా, మోత్కూరు మండలం, పాలడుగు గ్రామానికి చెందిన మేడి ఊషయ్య (70) జీవనోపాధి కోసం కొన్ని సంవత్సరాల క్రితం కూకట్ పల్లి నియోజక వర్గం బాలాజీ నగర్ లో నివసిస్తున్నారు. ఆయనకు రక్తనాళాలు సరిగా పనిచేయక పోవడం వలన వారి కుమారుడు కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గొట్టుముక్కల వెంకటేశ్వర రావు (జీవీర్) ను అయన కార్యాలయంలో కలిసి వారి తండ్రి పరిస్థితిని వివరించగా జీవీర్ వారిని నిమ్స్ ఆసుపత్రికి వెళ్ళమని చెప్పి అక్కడ డాక్టర్తో మాట్లాడి వారికి రక్తనాళాలకు సంబందినన(స్టంట్) ఆపరేషన్ నిమిత్తం ఎల్ ఓ సి కోసం దరఖాస్తు చేపించారు. కూకట్ పల్లి నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి బండి రమేష్ సహకారంతో వారికి ఎల్ ఓ సి ద్వారా 1,60,000 (లక్ష అరవై వేల రూపాయలు )మంజూరు అవగా,

ఆ లెటర్ ని ఊషయ్య కుమారుడు నర్సింహ జీవీర్ కార్యాలయం లో బండి రమేష్ ద్వారా ఎల్ ఓ సి అందుకున్నారు. ఈ సందర్భంగా అయన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, బండి రమేష్ మరియు జీవీర్ కు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శేరి సతీష్ రెడ్డి, తూము వేణు, సంజీవ, మేకల మైకేల్ తదితరులు పాల్గొన్నారు.

# జిపి వర్కర్స్ కు సమ్మె కాలం వేతనాలు వెంటనే విడుదల చేయాలి

## - ఎఐపికెఎంఎస్ జిల్లా ప్రధానకార్యదర్శి డిమాండ్



మోర్తాడ్:(ప్రజా కలం ప్రతినిధి) మార్చ్ 11

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జిపి సిబ్బంది కి సమ్మె కాలంలో నిలిపివేసిన వేతనాలు అన్ని గ్రామాల్లో చరలించిన ఇక్కడ మాత్రం అందజేయక పోవడం శోచనీయం అని, దీనితో పస్తువులతో జీవిస్తున్నారని తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్(ఐ ఎఫ్ టి యు అనుబంధం106) సోమవారం రోజు యూనియన్ ఆధ్వర్యంలో మోర్తాడ్ ఎంపీడీవో డి.తిర్మలకు వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా బి. కిషన్ మాట్లాడుతూ గ్రామాలలో పారిశుద్ధ పనులు నిర్వహిస్తూ ప్రజల ఆరోగ్యాలను కాపాడుతున్న సిబ్బందికి సమ్మె చేశారు అన్న సాకుతో వేతనాలు ఇవ్వకుండా నిలిపివేయడం సిగ్గుచేటు అన్నారు. ఇప్పటికే వెతనాలు అందక బాధపడుతున్న బాధలను రాష్ట్ర ముఖ్యమంత్రి,పంచాయతీరాజ్ శాఖ మంత్రి లు జోక్యం చేసుకోవాలని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు మొదటి తారీకు జీతాలు వేస్తున్నామని గొప్పగా చెప్పుకుంటున్న రాష్ట్ర ప్రభుత్వం పారిశుద్ధ కార్మికులకు మాత్రం సరియైన సమయానికి వేతనాలు ఇవ్వకపోవడం ఏంటని అయన ప్రశ్నించారు.

గత ప్రభుత్వం చేసిన నిర్లక్ష్యం అశ్రద్ధ నేటి ప్రభుత్వం కూడా జిపి కార్మికుల పట్ల నిర్లక్ష్యం కొనసాగించటం సరికాదని అన్నారు. మల్టీపర్పస్ వర్కర్ జీవోను రద్దుచేసి పెరుగుతున్న జనాభా కనుగుణంగా సిబ్బందిని పెంచాలని ఆయన కోరారు. ప్రతి కార్మికుడికి పిఎఫ్ ఈఎస్ఐ సౌకర్యం కల్పించి ఆదుకోవాలని అన్నారు. లేదంటే ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని ఆయన హెచ్చరించారు.

చనిపోయిన కార్మికుల దాన సంస్కారాలకు ఇవ్వాల్సిన డబ్బులు కూడా నేటికీ అందకపోవటం శోచనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ (ఐ ఎఫ్ టి యు) మోర్తాడ్ మండల కమిటీ అధ్యక్షులు లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి దసరత్, చిన్నక్క, రాజేశ్వరి, నర్సయ్య, నాగమణి, గంగు, ముత్తమ్మ గంగాధర్, నర్సయ్య, ముత్తేన్నపాల్గొన్నారు.